క్లుప్తంగా

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామంలోని 8వ వార్డులో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, షాదీఖానా చైర్మన్ ఎండీ కరీం, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, కంచర కుంట్ల రాంరెడ్డి, గుండెబోయిన రవికుమార్, లందగిరి భీమయ్య, నర్సింహ, ఐలయ్య, శ్రీను, యాదయ్య, బాలరాజు, ఎజాస్‌పాష, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో చిరువ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శామకూర రాజయ్య, నాయకులు చామట్ల శ్రీనివాస్, ఎండీ చాంద్‌పాష, ముత్యాల గణేష్, బోదుల యాదగిరి, ఎల్లయ్య, మల్లేష్, రమేష్, సతీష్, హాజీ, వినోద్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓబన్న విగ్రహావిష్కరణ


మాట్లాడుతున్న వల్లపు ఉప్పలయ్య

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని జెడ్పీహైస్కూల్ పక్కన ఏర్పాటు చేసిన వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు వడ్డెర సంఘం అధ్యక్షుడు వల్లపు ఉప్పలయ్య అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రానున్నట్లు తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు డి.యాదగిరి, వల్లెపు శ్రీనువాస్ కుమార్, వెంకటేష్, రాజు, నరేష్, తరణ్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు తొలగడానికి కులగణన దోహదం

రామన్నపేట: సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగడానికి కులగణన దోహదపడుతుందని డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్ తెలిపారు. శనివారం రామన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రం అనుకూలంగా స్పందించడం కాంగ్రెస్ పార్టీ సాధించిన గొప్ప విజయమన్నారు. జోడోయాత్రలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

ఉచిత కంటి వైద్యశిబిరం


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సంస్థాన్ నారాయణపురం: క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ సహకారంతో చౌటుప్పల్‌కు చెందిన గ్లోబల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం పుట్టపాక గ్రామంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు సామల భాస్కర్, పుట్టపాక పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గజం హనుమంతు, డాక్టర్ రాజు, శ్రీకాంత్, పానుగంటి వెంకట్రావు, అయిటిపాముల శంకర్, కోడి శివరాములు, గజం రమేష్, వాసం మహేష్, తడక వెంకటేశ్వర్లు, కొలను శంకర్, గుండు చంద్రకళ తదితరులున్నారు.

11 సెల్‌ఫోన్లు అప్పగింత


సెల్‌ఫోన్లు చూపుతున్న బాధితులు

సంస్థాన్ నారాయణపురం: వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన 11 సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. ఈమేరకు శనివారం ఎస్ఐ జగన్ సంస్థాన్ నారాయణపురంలో బాధితులకు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ట్రాకింగ్ చేసి సెల్‌ఫోన్లు రికవరీ చేసినట్లు చెప్పారు.

వైభవంగా కాశీవిశ్వేశ్వర స్వామి కల్యాణం

బీబీనగర్: మండలంలోని జైనపల్లి గ్రామంలో శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మట్టి రోడ్డే దిక్కు!

- జీటీకి నోచుకోని కప్రాయపల్లి- ఉప్పలపహాడ్ రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


గుంతలు పడిన మోదుబావిగూడెం రోడ్డు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూర్ మండలంలోని ఉప్పలపహాడ్ నుంచి మోదుబావిగూడెం వరకు, కప్రాయపల్లి నుంచి మోదుబావిగూడేనికి మట్టి రోడ్డే దిక్కయింది. ఈ రోడ్డుమార్గంలో పెద్దపెద్ద గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా..

గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కప్రాయపల్లి నుంచి వయా మోదుబావిగూడెం మీదుగా ఉప్పలపహాడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 5.50కోట్లు మంజూరు చేసింది. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శిలాఫలకం వేశారు. కానీ ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ఈరోడ్డు నిర్మాణం పూర్తయితే మండల కేంద్రంతో భువనగిరి, మోత్కూరు వెళ్లేందుకు సాకర్యంగా ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



ఉప్పలపహాడ్-మోదుబావిగూడెం రోడ్డు మార్గంలో పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డును బీటీగా మార్చాలి.

– బండ రవి, టి.రేపాక

బీటీ పనులు మొదలుపెట్టాలి



కప్రాయపల్లి నుంచి ఉప్పలపహాడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గతంలో నిధులు మంజూరయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి నిర్మాణ పనులు మొదలు పెట్టాలి.

– బబ్బురి రమేష్, మోదుబావిగూడెం

ఉదారత్వం చాటుకున్న విద్యార్థి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన విద్యార్థి ఆర్ల మనోజ్‌కుమార్ 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. దీంతో పాఠశాల యాజమాన్యం రూ.25వేల నగదును అతడికి ప్రోత్సాహకంగా అందజేసింది. విద్యార్థి ఈ నగదుతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి స్థానికంగా ఉన్న అమ్మనాన్న అనాథాశ్రమంలో శనివారం పంపిణీ చేసి తన ఉదారత్వాన్ని చాటుకున్నాడు.


అమ్మానాన్న ఆశ్రమంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న విద్యార్థి మనోజ్‌కుమార్

లేబర్‌కోడ్‌ల అమలు విరమించుకోవాలి


సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

రామన్నపేట: కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్‌లను అమలు చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ల అమలును నిరసిస్తూ ఈనెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం మండల పరిషత్ అధికారికి ముందస్తుగా సమ్మె నోటీసు అందజేశారు. వారిలో భిక్షం, రాము, ఎల్లయ్య, సాలయ్య, నరసింహ, హరీష్, లింగయ్య పాల్గొన్నారు.

యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి


ప్రథమ బహుమతి పొందిన టీమ్‌కు చెక్కు అందజేస్తున్న ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ నరసింహారెడ్డి

- ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి

మోటకొండూర్: యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. ఆర్కిటెక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎండీ చామల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చామల భానుచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీఎల్ క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. ఫైనల్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలను చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవర్చి, సక్రమ మార్గంలో నడిపేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. మొదటి బహుమతి మోటకొండూర్‌కు చెందిన లెవెన్ వారియర్స్ టీంకు రూ.31 వేల చెక్కు, షీల్డ్‌లు, రెండవ బహుమతి మాటూర్ టీంకు రూ.21వేల చెక్, షీల్డ్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగుల ఉపేందర్, హైకోర్టు న్యాయవాది రాజేందర్‌రెడ్డి, చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్‌చందర్‌రెడ్డి, చామల సురేష్‌రెడ్డి, కర్రె ప్రవీణ్, శ్రీకాంత్, పృథ్వీ, మహేష్, ప్రదీప్, భీమార్జున్, విజయ్‌రెడ్డి, ఇలియాజ్, అవినాష్, చందు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఏఐవైఎఫ్ కృషి


యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకు, సామాజిక అభివృద్ధికి ఏఐవైఎఫ్ పాటుపడుతుందన్నారు. నేటి యువత మతోన్మాదానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి, రాయగిరి బాలకిషన్, ఏఐవైఎఫ్ నాయకులు పాకలపాటి రాజు, కంబాల సత్యం, రావుల శ్రీను, రాజేష్ తదితరులున్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

వలిగొండ : మండల కేంద్రంలో శనివారం ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మారోజు నరసింహాచారి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచిత పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. సమగ్ర యువజన విధానానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సుద్దాల సాయి కుమార్, భూష శివ, చంద్రమౌళి, పూడూరు నరేష్, బాలగోని మచ్చగిరి, ప్రశాంత్, ఉయ్యాల మచ్చగిరి పాల్గొన్నారు.


సంస్థాన్ నారాయణపురంలో ఏఐవైఎఫ్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో శనివారం ఏఐవైఎఫ్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. జెండాను సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేశం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సమస్యల పరిష్కారానికి ఏఐవైఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, మారగోని నాగరాజు, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, శనిగల నరేష్, సింగపంగ రమేష్, మంచాల సైదులు, కిషన్, జంగయ్య, లక్ష్మణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై ప్రధాని మోదీ నిర్ణయం చరిత్రాత్మకం


ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: దేశంలో కులగణనపై ప్రధాని నరేంద్ర మోదీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సీకి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం మరింత బలపడుతుందన్నారు. తెలంగాణాలో కులగణన తప్పుల తడకగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని బూటకపు మాటలు మానుకొని, కుల గణన రిపోర్టును శ్రద్ధతో చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆకుల చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్, పట్టణ కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, ఆయా మోర్చాల అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, మందోజు నరేష్, సీనియర్ నాయకులు బోనగిరి శ్యాంసుందర్, బెలిదే అశోక్, లెంకలపల్లి శ్రీనివాస్, ఎరుకల చైతన్యగౌడ్, ఆలేటి కర్ణ, ఆవుల సత్యనారాయణ, పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, శివరాత్రి శ్రీశైలం, నల్ల వాసుదేవ రెడ్డి, కాలూరి విజయ్, వంశీ తదితరులున్నారు.

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న విజయ్‌కుమార్


అవార్డు అందుకుంటున్న బడుగు విజయ్‌కుమార్

భూదాన్‌పోచంపల్లి: భూదాన్‌పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్‌కుమార్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 15వ దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ -2025లో ఫెస్టివల్ డైరెక్టర్ రాంభూల్‌సింగ్ ఆయనకు అవార్డు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్యకొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన యూనిటీ ది మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్ డాక్యుమెంటరీగాను ఆయన ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు.

నేరాల నియంత్రణకే తనిఖీల నిర్వహణ


పోలీసులకు సూచనలు చేస్తున్న భువనగిరి ఏఎస్పీ రాహుల్‌రెడ్డి

- భువనగిరి ఏఎస్పీ రాహుల్‌రెడ్డి

భువనగిరిటౌన్ : నేరాల నియంత్రణకే తనిఖీలు నిర్వహిస్తున్నామని భువనగిరి ఏఎస్పీ రాహుల్‌రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి భువనగిరి పట్టణంలోని హన్మాన్‌వాడలో 188 మంది పోలీసులు అధికారులతో కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి ధ్రువపత్రాలు లేని 28 ద్విచక్రవాహనాలను, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. రెండు లిక్కర్ కేసులు, ఒక గుట్కా కేసులో ముగ్గురు అనుమానితులను, నలుగురు రౌడీషీటర్లను అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్పీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత అని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. మీ ఏరియాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపార సముదాయాలు, కాలనీల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, ఎస్ఐలు, కుమారస్వామి, లక్ష్మీనారాయణ, పోలీసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు

మోత్కూరు : ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య అందుతుందని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ఉత్తమ ఫలితాల అభినందన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. 541 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించిన దేవినేని అర్చన, 540 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన శివానిలతో పాటు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన 538 అక్షయశ్రీ, 510 రోషన్ నాగసాయి, 502 సుష్మశ్రీ, 501 గణేష్‌లతో పాటు అమృత వర్షిణి, మహేశ్వరి, దివ్య, సాయి పూజిత, రమ్యశ్రీ, అనిల్, దీపిక, శ్రీజలను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఇ.రాంప్రసాద్, జి.రవీందర్ రెడ్డి, జక్కుల రవికుమార్, బి.లింగయ్య, మర్రి జయశ్రీ, ఎం.అశోక్, రేవతి, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రామన్నపేట: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీరప్పస్వామి దేవాలయంలో శనివారం రెండవరోజు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మీగణపతి, నవగ్రహ, స్థాపిత దేవతారాధన పూజల అనంతరం చండీహోమం జరిపించారు. వేడుకల్లో పెద్దకురుమ మోటె లక్ష్మణ్, శెల్వోజీ ఈతాపుల రాజు, ఆలయ చైర్మన్ మోటె మల్లేశం, గొరిగె బీరప్ప, సిందం లింగయ్య, మోటె అంజయ్య, మిర్యాల మల్లేశం, మోటె మహేష్, రమేష్, లింగస్వామి పాల్గొన్నారు.


హోమంలో పాల్గొన్న దంపతులు

రాంనగర్‌లో విద్యుత్‌ను పునరుద్ధరించాలి

భువనగిరి: భువనగిరి పట్టణంలోని రాంనగర్‌లో విద్యుత్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి స్థానిక రాంనగర్‌లోని నల్లగొండ రోడ్డుపై స్థానికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఈదురు గాలులతో ఈ నెల 2న సాయంత్రం నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను 24 గంటలు గడిచినా పునరుద్ధరించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్ కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మోత్కూరు : మోత్కూరు జెడ్పీహెచ్ఎస్ స్వీపర్ ఇట్టబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతిచెందాడు. ఉపాధ్యాయులు, పూర్వ ఉపాధ్యాయుల, పూర్వ విద్యార్థుల గ్రూపుల నుంచి సేకరించిన విరాళాలు రూ.63,600లను ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. వారిలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, జయశ్రీ, వెంకటాచారి, గుజ్జ సోమనర్సయ్య, మురళీ, బయ్యని రాజు, ఎండీ నిజాం, రవి, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన గరిసె అశీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సేకరించిన రూ. 45వేల ఆర్థిక సాయాన్ని శనివారం బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ బండి కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి, రాజనారాయణ, ఎర్ర వెంకటేష్, దిరావత్ వెంకటేష్ నాయక్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి, గరిసె జంగయ్య, సుర్వి బాలరాజు, బాలకిషన్, మహేందర్‌నాయక్ పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న బండి కృష్ణ తదితరులు

నీటి ఎద్దడిని నివారించాలి

ఆలేరు: పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శనివారం ఆలేరులోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ నీళ్లు కూడా సరిపోవడం లేదన్నారు. అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో నాయకులు చొడబోయిన కనకయ్య, పరుశురాములు, ప్రవీణ్, రవి, ఆంజనేయులు, సరళ, రాజు పాల్గొన్నారు.

నేలకొరిగిన వరి చేను

బీబీనగర్: మండలంలోని బ్రాహ్మణపల్లి, బట్టుగూడెం, చిన్నరావులపల్లి, బీబీనగర్ గ్రామాల్లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతోపాటు ఈదురు గాలులకు వరి చేలు నేలకొరిగాయి. మామిడి కాయలు నేలరాలాయి. బీబీనగర్-నాగిరెడ్డిపల్లి రోడ్డు మార్గంలో చెట్లు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.


బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈదురు గాలులకు నేలకొరిగిన వరి చేను

ఆత్మకూరు(ఎం)లో బొడ్రాయి పండుగ


బొడ్రాయి వద్ద పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శనివారం బొడ్రాయి పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో హోమం, పూర్ణాహుతి, హారతి, మంత్రపుష్పం జరిపించారు. బొడ్రాయికి మహిళలు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలు మారెమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, కట్ట మైసమ్మలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగోని అయిలయ్య, ఉత్సవ మహారాజపోషకులు ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఏనుగు సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడ నగేష్, బీసు చందర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు, మాజీ ఎంపీటీసీలు యాస కవిత, దిగోజు నర్సింహాచారి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఓపెన్ జిమ్‌లు

- పర్యవేక్షణ లేకపోవడంతో ధ్వంసమవుతున్న పరికరాలు
- పట్టించుకోని అధికారులు


భట్టుగూడెంలో ధ్వంసమైన ఓపెన్ జిమ్ పరికరాలు

బీబీనగర్: ప్రజలు వ్యాయామం చేసేందుకు వీలుగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారుతున్నాయి. దీంతో కొందరు ఆకతాయిలు పరికరాలను ధ్వంసం చేయడంతోపాటు దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో బీబీనగర్ మండలంలోని బీబీనగర్, భట్టుగూడెం, రాయరావుపేట, చిన్నరావులపల్లి, బ్రహ్మణపల్లి, జమీలాపేట, పడమటిసోమారం తదితర గ్రామాల్లో 20కి పైగా ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కో జిమ్‌కు రూ.2లక్షల నిధులు కేటాయించి పరికరాలను కొనుగోలు చేసి ప్రభుత్వ స్థలాల్లో అమర్చారు. కానీ అవి గ్రామాలకు దూరంగా ఉండడం, నిర్వహణ లేకపోవడంతో వాటిని ఎవరూ వినియోగించుకోవడం లేదు.

అధికారులు దృష్టి సారించకపోవడంతో..

ఓపెన్ జిమ్‌ల నిర్వహణపై అధికారులు దృష్టి సారించకపోవడంతో కొందరు ఆకతాయిలు రాత్రి వేళల్లో పరికరాలను ధ్వంసం చేసి ఇనుప సామగ్రిని దొంగిలించుకుపోతున్నారు. తాజాగా భట్టుగూడెం గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కొన్ని పరికరాలు ఎత్తుకెళ్లారు. ఉన్నతాధికారులు స్పందించి తిరిగి ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం

భట్టుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. తిరిగి జిమ్ పరికరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

– సత్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, భట్టుగూడెం